యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

- **బీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య**

గద్వాల, జనవరి 12 : దేశ యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసు కొని ఆయన ఆశయాలను కొనసా గించాలని బీఆర్ఎస్‌వీ జి ల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య పిలుపునిచ్చారు. వివేకానంద జ యంతిని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్‌లో ఉన్న వివేకానం దుడి విగ్ర హానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ గొప్ప తనాన్ని, ఔనత్యాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వేదాంతి వివేకానందుడని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మాజ్, మాధవ, నరేశ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగించాలి

అయిజ, జనవరి 12 : స్వామి వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని అడుగులు వేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు పిలు పునిచ్చారు. ఆదివారం అయిజ పట్టణంలోని కేబీఎస్ బ్యాంక్ సమీపంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అయిజ పట్ట ణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నేత, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సింధనూర్‌లో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం సింధనూర్ గ్రామం నుంచి టీటీదొడ్డి గ్రామం వరకు ఉన్న పంచాయతీ రాజ్ బీటీ రోడ్డు గుంతలమయంగా మారడంతో మట్టి వేసి చదును చేశారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు సురేశ్, భీమేశ్, వెంకటేశ్, విజయ్, దుల్ల య్య, రామాంజ నేయులు, తిరుమలేశ్, మంజునాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ రూరల్, జనవరి 12 : మండలంలోని సంకాపురంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆదివారం శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి సభ్యులు సత్యనారాయణ, కృష్ణ, ఈశ్వర్, గోపాల్, గ్రామస్తులు తిమ్మప్ప, దేవర గోపాల్, చైర్మన్ రాముడు, సూర్యనారాయణ, గోపాల్, నర్సింహాచారి, బజారి, రఘు, గోపికృష్ణ, శ్రీను,ఈశ్వరన్నగౌడ్, తిమ్మప్ప పాల్గొన్నారు.

గద్వాల పట్టణంలో..

గద్వాల టౌన్, జనవరి 12: యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానం దుడి జయంతి ఉత్సవాలను విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు, కులసంఘాలు, యువజన సంఘాలు, ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా నిర్వహించుకున్నాయి. ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌మార్గ్‌లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థులు ఆంజనేయులు, గణేశ్, వీహెచ్‌పీ నాయకులు ప్రవీణ్, శ్రీకాంత్, మనోజ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, బీజేపీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఎంఏఎల్‌డీ కళాశాల అధ్యాపకులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు,సంఘాల నాయకులు పాల్గొన్నారు.


గట్టులో వివేకానంద జయంతి వేడుకలను నిర్వహిస్తున్న ప్రజలు

గద్వాల మండలంలో..

గద్వాల రూరల్, జనవరి 12 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్‌నాయుడు, సత్యనారాయణ, గోపాల్, నీలేశ్వర్‌రెడ్డి, వాసు, అశోక్‌రెడ్డి, శాంతిరాజు, మన్యస్వామి, చిన్నయ్య, లక్ష్మీకాంతరెడ్డి, రాముడు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, జనవరి 12: మండలకేంద్రంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ పురవీధుల్లో యువత శోభాయాత్ర నిర్వహించి ఛత్రపతి శివాజీ చౌరస్తాలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జెడ్పీ పాఠశాల ఆవరణలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, కౌన్సిలర్ లావణ్య, ఎస్సై సురేశ్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ పట్టణ అధ్యక్షుడు మహంకాళి రాజేశ్, నాయకులు అఖిల్, సాయి, తిరుమలేశ్, ఉదయ్, మాధవ్ ఉన్నారు.

యువతకు దిక్సూచి వివేకానంద

ఆత్మకూరు, జనవరి 12: దేశ నిర్మాణానికి మూల స్తంభం లాంటి యువతరంలో స్ఫూర్తి నింపడానికి స్వామి వివేకానంద దిక్సూచిగా ఎంతో కృషి చేశారని పలువురు నాయకులు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతిని సందర్భంగా మండలం వ్యాప్తంగా ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీలోని వివేకాందన స్వామి విగ్రహానికి సేవా సమితి ఆధ్వర్యంలో భారీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆవోపా, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలోనూ స్వామీజీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆరెపల్లి గ్రామ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆత్మకూరు సర్కారు దవఖానాలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతి వేడుకలు పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మెగా రక్తదాన శిబిరం

పాన్‌గల్, జనవరి 12 : మండలంలోని గోప్లాపూర్ గ్రామానికి చెందిన బొమ్మ రమేశ్ వర్ధంతి, అదేవిధంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు, సోమిశెట్టి కిశోర్ సౌజన్యంతో 40మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సాయిప్రసాద్‌గౌడ్, యువశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మాజీ ఎంపీటీసీ మిద్దె కృష్ణ, ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నవీన్, కిశోర్, రెడ్‌క్రాస్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

యువతకు స్వామి వివేకానందుడు ఆదర్శం

కొత్తకోట, జనవరి12 : వివేకానంద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తకోట చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లా మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి హాజరై మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మున్సిపాలిటీ కేంద్రంలోని గాడ్స్ ఆన్ వారియర్స్ చోట ఖాన్ కరాటే టూ ఇండియా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. కనిమెట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ గాదం రాణిపరమేశ్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస, చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో యాదగిరి, అయ్యన్న, ప్రశాంత్, కిరణ్, నాగేశ్, ప్రశాంత్, రాజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, వహీద్, సుమంత్, ప్రేమ్‌కుమార్, అబ్దుల్ నబీ, అంజి, తాహీద్, బాబా, అజ్మీర్, చెన్నయ్య, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, వార్డు సభ్యులు వాకిటి పరశురామ్, సురేశ్, రాఘవేంద్ర, వెంకట్, రాములు, రామ్‌రెడ్డి, భరత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో వివేకానంద స్వామి జయంతి నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏదుల మండలకేంద్రంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలకకు వనపర్తి సీఐకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి హాజరై, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. ఈసందర్భంగా 15మంది యువకులు రక్తదానం చేశారు. వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

రాజోళిలో రక్తదాన శిబిరం

రాజోళి, జనవరి 12 : స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో చిరంజీవి అసోసియేషన్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. చిరంజీవి అసోసియేషన్ ఫాన్స్ మండల అధ్యక్షుడు శివరామయ్య, ఉపాధ్యక్షులు హుసేన్ ఆధ్వర్యంలో 27 యూనిట్ల రక్తం సేకరించి రెడ్‌క్రాస్ సొసైటీకి అందించినట్లు తెలిపారు. అలాగే మండల కేంద్రంలో జైశ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో జెడ్పీ హెచ్‌ఎస్ ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు నిసాక్, ప్రవీణ్ కుమార్, సుధీర్, ఉమర్, రఫీ, శాంతయ్య పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

పెద్దమందడి, జనవరి 12 : మండలంలోని పామిరెడ్డిపల్లి, వెల్టూరు గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ మన్నె పుష్పలతో ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మహేశ్, రమేశ్, శివానంద్, శ్రీనివాస్‌రెడ్డి, లింగం తిరుపతయ్య, యాదయ్య, బాలస్వామి, అశోక్, ప్రేమ్‌సాగర్, బుసయ్య, మల్లన్న, సత్తన్న, నవీన్, రవి, ఖాజాఉస్సేన్, వెంకటన్న, రాము, బాబు, ప్రవీణ్, శివ, వెంకటేశ్, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

అయిజ : స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు

గద్వాలలో వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏదులలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న సీఐ కృష్ణ

శ్రీరంగాపురం శేరుపల్లిలో వివేకానంద జయంతి వేడుకలు

రాజోళిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసిన యువకులు

అయిజ : సింధనూర్‌లో మొక్కలు నాటున్న యూత్ సభ్యులు

గోప్లాపూర్‌లో రక్తదానం చేసిన యువతకు సర్టిఫికేట్ అందజేస్తున్న దృశ్యం

ఆరెపల్లిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న వివేకానంద సేవా సమితి ప్రతినిధులు

గద్వాల జిల్లా కేంద్రంలో వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

గట్టు, జనవరి 12 : స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. గట్టు, అంతంపల్లిలో వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

- **మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి**

వనపర్తి టౌన్, జనవరి 12: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసు కోవాలని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలంలోని కిష్టగిరి గ్రామంలో నిర్వహిస్తున్న సంత్ సేవా లాల్ యూత్ క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల ఐక్యత, మానసిక ప్రశాంతత, ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించి ఉత్సాహపరిచారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలు పొందిన శంకర్‌నాయక్, మోహన్‌నాయక్‌ను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ధర్మనాయక్, కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ రావుల

చైర్‌పర్సన్ కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ

పెబ్బేరు, జనవరి 12 : పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ కుటుంబాన్ని ఆదివారం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల ఆమె మామ ఎద్దుల రాములు మృతి చెందిన నేపథ్యంలో రాములు కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు సాయినాథ్‌ను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, దిలీప్‌రెడ్డి, వెంకటేశ్, రాజశేఖర్, విశ్వ రూపం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

ఆలయంలో ముగ్గుల పోటీలు

- **బహుమతులు అందజేసిన సింగిరెడ్డి వాసంతి**

వనపర్తి టౌన్, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం కౌన్సిలర్ ఉంగ్లం అలేఖ్య తిరుమల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి హాజరై ముగ్గులను పరిశీలించారు. ఈ పోటీల్లో 29 మంది మహిళలు పాల్గొనగా ఉపాధ్యాయురాలు సుధారాణి, జనుంపల్లి శ్రీదేవి, డాక్టర్ దివ్య తేజలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ప్రథమ బహుమతి అప్పరాలకు చెందిన నిఖిత రూ.5వేలు, ద్వితీయ బహుమతి మల్లేశ్వరి, రూ.3వేలు, తృతీయ బహుమతి కలకొండ మిత్రలకు గెలుపొందారు. విజేతలకు నగదు బహుమతి, పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులను సింగిరెడ్డి వాసంతి, ఆలయ ధర్మకర్త అయ్యలూరి రఘునాథ్‌శర్యుల అందజేశారు. ఈ పోటీలకు జ్యోషి సంధ్యా గోపాలశర్మ, అంగడి నరేందర్, ఐటీసీ డీలర్ మధుసూదన్‌రెడ్డి ,శ్రీవారి భోజనశాల మానస గంగాధర్ సహకరించినట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పలుస రమేశ్‌గౌడ్, వాకిటి శ్రీధర్, నీలస్వామి, వేణురెడ్డి, సునీల్, హేమంత్ కడం శేఖర్, దండు శ్రీను, యాది, సుజాత పాల్గొన్నారు.

సేవారత్న పురస్కార్ అవార్డుకు మండలవాసి ఎంపిక

పాన్‌గల్, జనవరి 12 : వివేకానంద జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని భారత వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సేవారత్న పురస్కార్ అవార్డుకు మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన మాజీ సింగిల్‌విండో చైర్మన్ బాధ గౌని కుమార్‌గౌడ్, శారదమ్మ దంపతుల కుమార్తె బాద గౌని మానస ఎంపిక యారు. ఈసంస్థనుంచి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఐదుగురిని ఎంపిక చేయగా అందులో ఈమె ఉన్నారు. మానస మండలంలోని ఈమధ్యకాలంలో చింతకుంట లో శిథిలావస్థలో ఉన్న శివాలయాన్ని రూ.2కోట్లు 25లక్షల వ్యయంతో నిర్మించడం, ప్రాథమికోన్నత పాఠశాల అదనపు గది నిర్మాణాన్ని చేపట్టడం, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు భారత్ వికాస్ పరిషత్ ప్రముఖులు సుబ్బారావు, హన్మంతురావు, పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సతీశ్‌గౌడ్ తెలిపారు. బాద గౌని మానస గౌడ్‌ప్రస్తుతం షైన్ ఏ లైఫ్ ట్రస్ట్ ఫౌండర్‌గా వ్యవహరిస్తున్నారు. కార్యక్రమంలో నాగరాజు, మాధవీత, నర్సింహచారి, నర్సింహరావు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత మానసగౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కూచిపూడిలో స్వర్ణ నందులు సాధించిన అక్కాచెల్లెళ్లు

హైదరాబాద్‌లో అవార్డులు అందుకుంటున్న చిన్నారులు

వడ్డెపల్లి, జనవరి 12 : కొంకల గ్రామానికి చెందిన రామకాంత్, వెన్నెల అక్కాచెల్లెళ్లు ఆదివారం సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ చిక్కడపల్లిలోని మహతి ఆర్ట్ థియేటర్ వారి ఆధ్వర్యంలో త్యాగరాయ గాన సభలో నిర్వహించిన కూడి పుడి నృత్య పోటీల్లో పాల్గొని స్వర్ణ నందులను సాధించినట్లు చిన్నారుల తల్లి దండ్రులు అనురాధ, మదన్, గురువు నారాయణ స్వామి తెలిపారు. అవార్డులను ప్రముఖ అస్ట్రాలిజన్ దయగ్న శర్మ విజేతలకు అందజేసి ఆశీర్వదించినట్లు తెలిపారు.

విద్యార్థులు ప్రభుత్వ గురుకులాల్లో చేరాలి

- **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

గద్వాల, జనవరి 12 : విద్యార్థులు ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశ పరీక్షల 2025 దరఖాస్తు గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

యువత విజయపథాన నడవాలి

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత విజయ పథాన నడవాలని ఎమ్మెల్యే సూచించారు. వివేకానందా జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబర్, నాయకులు బందారి భాస్కర్, గడ్డం కృష్ణారెడ్డి, వేణుగోపాల్, సత్యారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, విక్రమసింహారెడ్డి, మురళి, కృష్ణ, సాయిశ్యాంరెడ్డి, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

ఎల్ వోసీ అందజేత

మల్దకల్,జనవరి 12 : మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామానికి చెందిన రాధమ్మ ఇటీవల అనారోగ్యానికిగురై మెరుగైన చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నది. ప్రభుత్వం నుంచి రూ.1.50 లక్షలు ఎల్ వోసీ మంజూరు కాగా ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బాధితురాలి భర్తకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, విక్రంసింహారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తూంకృష్ణారెడ్డి, కౌన్సిలర్ మురళీ, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిన్నప్పటి నుంచే క్రీడలపై అవగాహన కల్పించాలి

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి టౌన్, జనవరి 12 : విద్యార్థులకు చిన్నప్పటి నుంచే క్రీడలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం యువజన క్రీడోత్సవాల సందర్భంగా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన చెస్ రాష్ట్రస్థాయి పోటీలు, ఫుట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేశ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్ బ్రహ్మంచారి, చీర్ల సత్యం, వెంకటేశ్, విభూది నారాయణ, నక్క రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

చెస్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గ్రామీణ స్థాయి క్రీడా పోటీలే భవిష్యత్‌కు మార్గాలు

పెద్దమందడి, జనవరి 12: గ్రామీణస్థాయి క్రీడా పోటీలే బంగారు భవిష్యత్‌కు మార్గాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ముందుగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిత్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపురెడ్డి, రఘుప్రసాద్, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, వెంకటస్వామి, మాజీ సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, జయంతి, మహముద్, భీంరెడ్డి పాల్గొన్నారు.

కుర్వ దేశన్న కుటుంబానికి ఆర్థిక సాయం

పాల్వాయిలో కుటుంబానికి నగదును అందజేస్తున్న సోషల్ రెస్పాన్స్‌బీలిటీ టీం సభ్యులు

మల్దకల్, జనవరి 12 : మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన కుర్వదేశన్న అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న సోషల్ రెస్పాన్స్ బీలిటీ టీం సభ్యులు ఆదివారం వారికి నగదును అందజేశారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మురళీ, రామన్న, చందు, షకీల్, ఉదయ్, కృష్ణ, నాగేశ్ మాట్లాడుతూ దేశన్నకు ఐదుగురు సంతానం. వీరిలో ఒక అమ్మాయి, అబ్బాయి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందారన్నారు. మిగిలిన ఇద్దరు అమ్మాయిలు, అబ్బాయి దివ్యాంగులున్నారు. కుటుంబ పెద్దదిక్కు దేశన్న కూలీ పనులు చేస్తూ కుటుంబ పోషణ చేసేవాడన్నారు. దేశన్న కూడా అనారోగ్యంతో ఇంటికే పరిమితం కావడంతో దవాఖాన ఖర్చులకు గానూ సోషల్ రెస్పాన్స్‌బీలిటీ సభ్యులు ఆదివారం ఆ కుటుంబానికి రూ.45వేలు నగదుతోపాటు రూ.5వేలు విలువైన నిత్యావసర సరుకులను అందజేశారన్నారు. ఆ కుటుంబాన్ని టీం సభ్యులు ఆదుకోవడంపై గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, జనవరి 12 : మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన తిరుపతయ్య (52) మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్‌కుమార్ రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు కావలి కృష్ణయ్య, పానుగంటి కుర్మయ్య, నందిమల్ల యాదయ్య, రాజు, మునేశ్, గోవర్ధన్, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గద్వాల అర్బన్, జనవరి12 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు గద్వాల టౌన్ ఎస్సై కల్యాణ్ కుమార్ పేర్కొన్నారు. ఎస్సై కథనం మేరకు..ఆదివారం మండలంలోని గోనుపాడు నుంచి జిల్లా కేంద్రంలోని నవరంగ్ థియేటర్ సమీపంలో ఓ ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో సుంకులమ్మ మెట్టు వద్ద ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్ మద్దిలేటి, ట్రాక్టర్ యాజమాని కర్రెప్పలపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

అయిజ రూరల్, జనవరి12 : మండలంలోని వెంకటాపురం గ్రామ స్టేజీ వద్ద ఉన్న